# India-Vietnam Political Consultations and Strategic Dialogue

November 12, 2021

## భారత్-వియత్నాం రాజకీయ సంప్రదింపులు మరియు వ్యూహాత్మక చర్చలు

నవంబర్ 12, 2021

1. భారత్ మరియు వియత్నాం విదేశాంగ కార్యాలయాల మధ్య 11వ విడత రాజకీయ సంప్రదింపులు అలాగే 8వ విడత వ్యూహాత్మక చర్చలు 2021 నవంబర్ 12న ఆల్‌లైన్‌లో జరిగాయి. వీటికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) సెక్రటరీ (తూర్పు) శ్రీమతి రివా గంగూలీ దాస్ మరియు వియత్నాం ఉప విదేశాంగ మంత్రి గుయెన్ క్వోక్ జుంగ్ నేతృత్వం వహించారు.

2. "శాంతి, సుసంపన్నత మరియు ప్రజల కోసం ఉమ్మడి దృక్పథం" ద్వారా దిశానిర్దేశం చేయబడుతున్న భారత్-వియత్నాం సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను ఇరు పక్షాలు సమీక్షించాయి. భారత్ మరియు వియత్నాం ప్రధాన మంత్రులు 2020 డిసెంబర్‌లో జరిగిన తమ వర్చువల్ సదస్సులో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఆమోదించారు అలాగే 2021-2023 కార్యాచరణ ప్రణాళికపై తమ విదేశాంగ మంత్రులు సంతకాలు చేశారు.

3. కోవిడ్-19 మహమ్మారికి సంబంధించిన ఆటంకాలు నెలకొన్నప్పటికీ, తమ బహుముఖ ద్వైపాక్షిక సంబంధాల్లో స్థిరమైన పురోగతి పట్ల, ముఖ్యంగా వర్చువల్ వేదికల ద్వారా తరచుగా ఉన్నత స్థాయి సంప్రదింపులు చోటుచేసుకోవడంపై వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఉన్నత స్థాయి చర్చలు అలాగే భారత్-వియత్నాం దౌత్య సంబంధాలకు 2022లో 50వ వార్షికోత్సవానికి గుర్తుగా వేడుకల నిర్వహణతో సహా భవిష్యత్తు సహకార ఎజెండా గురించి కూడా వారు చర్చించారు.

4. పరస్పర ప్రయోజనం కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై, ముఖ్యంగా కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో తమ అభిప్రాయాలను ఇరు పక్షాలు ఇచ్చిపుచ్చుకున్నాయి. ఇరు దేశాల్లో ఆర్థిక రికవరీకి మద్దతుగా నిలిచేందుకు భాగస్వామ్యానికి సంబంధించి కొత్త అవకాశాలను వారు అన్వేషించారు. తక్షణ ప్రభావిత ప్రాజెక్టులు, ఐటీఈసీ మరియు ఈ-ఐటీఈసీ చొరవలు, పీహెచ్‌డీ ఫెలోషిప్‌లు, డిజిటల్

కనెక్టివిటీ ఇంకా వారసత్వ పరిరక్షణ వంటి చర్యల ద్వారా వియత్నాంకు అభివృద్ధి మరియు సామర్థ్య నిర్మాణ సహాయాన్ని భారత్ అందిస్తుందని సెక్రటరీ (తూర్పు) పునరుద్ఘాటించారు.

5. భారత్ మరియు వియత్నాం ప్రస్తుతం తాత్కాలిక సభ్య దేశాలుగా వ్యవహరిస్తున్న ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ)తో సహా బహుళపక్ష వేదికల్లో తమ సన్నిహిత సమన్వయం పట్ల ఇరు పక్షాలు సంతృప్తిని వ్యక్తం చేశాయి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలోని దేశాలన్నింటి కోసం సహకారాత్మక భద్రత, సుసంపన్నత మరియు అభివృద్ధిని సాధించేందుకు, భారత్ యొక్క ఇండో-పసిఫిక్ ఓషన్స్ చొరవ మరియు ఇండో-పసిఫిక్‌పై ఆసియాన్ యొక్క అవుట్‌లుక్‌కు అనుగుణంగా తమ ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించుకోవడానికి కూడా వారు అంగీకరించారు.

**న్యూఢిల్లీ**
**నవంబర్ 12, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.